58 మంది పిల్లలకు విముక్తి

- ఆపరేషన్ ముస్కాన్ టీంను అభినందించిన ఎస్పీ

మహబూబ్‌నగర్, ఆగస్టు 2: ఆపరేషన్ ముస్కాన్-10లో భాగంగా 58 మంది బాలకార్మికులుగా ఉన్న వారిని గుర్తించి వారికి విముక్తి కల్పించినట్లు ఎస్పీ జానకి తెలిపారు. శుక్రవారం ఎస్పీ మా ట్లాడుతూ ఆపరేషన్ ముస్కాన్ టీం సి బ్బంది పనితీరును ఎస్పీ అభినందించారు. జూలైలో నిర్వహించిన ఆపరేషన్ ము స్కాన్-10 కార్యక్రమం ద్వారా జిల్లాలో 58మంది బాలకార్మికులను రెస్క్యూచేశారని, తప్పిపోయిన పిల్లలతో పాటుగా, బాలకార్మికులుగా పనిచేస్తున్న చిన్నారులను, అక్రమరవాణాకు గురవుతున్న చిన్నారులను ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాల ద్వారా గు ర్తించి, వారిని రక్షించి, పునరావాసం కల్పించామన్నారు. జిల్లా వ్యాప్తంగా లేబర్, ఉ మెన్, చైల్డ్ వెల్ఫేర్, ఎన్‌జీవో పోలీసు అధికారులతో కలిపి టీం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రిస్క్యూచేసిన బాలలకు పునరావాసం, విద్యను కల్పించే లా వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ టీమ్‌లో పనిచేసిన సభ్యులను ఎస్పీ అభినందించారు.

జిల్లాలో 68మందికి స్థాన చలనం

- ఇంటర్ విద్యాశాఖలో బోధన, బోధనేతర సిబ్బంది బదిలీలు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఆగస్టు 2: ఇంటర్ విద్యాశాఖ పరిధిలో బోధన, బోధనేతర సిబ్బంది బదిలీలకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతించడంతో మహబూబ్‌నగర్ జిల్లాలో 68మందికి స్థాన చలనం జరిగింది. జూన్ 30నాటికి ఒకే స్థానంలో ఐదేళ్లకు పైగా పనిచేస్తున్న వారికి తప్పనిసరి బదిలీ చేశారు. వారు ఆప్షన్ ఇవ్వకున్నా ఇంటర్ విద్యాశాఖే ఎక్కడ ఖాళీ ఉంటే అక్కడికి పంపించింది. 2026 జూన్ 30, ఆలోపు పదవీ విరమణ ఉన్నవారిని బదిలీల నుంచి మినహాయించారు. ఒకే స్థానంలో రెండేళ్ల సర్వీసు పూర్తయిన వారికి బదిలీ కోసం దరఖాస్తుకు అవకాశం కల్పించారు. ఆన్‌లైన్ విధానంలోనే ప్రక్రియ పూర్తి చేసినట్లు డీఐఈవో కార్యాలయ అధికారులు వెల్లడించారు. గతేడాది ఏప్రిల్‌లో రెగ్యులరైజ్ అయిన ఒప్పంద అధ్యాపకుల సర్వీసు రెండేళ్లు పూర్తి కానందున బదిలీల్లో అవకాశం దక్కలేదు. జిల్లాలో ఐదుగురు ప్రిన్సిపాళ్లు బదిలీ కాగా, వారి స్థానాల్లో మిడ్జిల్‌కు తిరుపతయ్య, అడ్డాకుల- శివరామకృష్ణ, జడ్చర్ల(బాలికల)- రాధ, యన్మన్‌గండ్ల-మద్దిలేటి, బాలానగర్‌కు టి.రమేశ్‌లింగం వచ్చారు. మొత్తంగా అధ్యాపకులు-30మందికి, గ్రంథపాలకులు ఇద్దరికి, సీనియర్ సహాయకులు-9, జూనియర్ సహాయకులు-5, టైపిస్టులు-2, రికార్డు అసిస్టెంట్లు-10, ఆఫీసు సబార్డినేటర్లు-5 మందికి స్థాన చ లనం కలిగింది.

పీజీ కళాశాల తనిఖీ చేసిన పీయూ వర్సిటీ బృందం

మొక్కలు నాటి నీళ్లు పోస్తున్న మధుసూదన్‌రెడ్డి

జడ్చర్ల, ఆగస్టు 2: జడ్చర్ల డాక్టర్ బీఆర్ ఆర్ ప్రభుత్వ కళాశాలలో గత ఏడాది నుంచి నిర్వహిస్తున్న పీజీ కళాశాలను గురువారం పీజీ వృక్షశాస్త్ర విభాగంలో వసతులపై పాలమూరు యూనివర్సిటీ ఇన్‌చార్జి రిజిస్టర్ మధుసూదన్‌రెడ్డి, ఉస్మానియా విశ్వవిద్యాలయం వృక్షశాస్త్ర విభాగాధిపతి ఆచార్య రమాదేవి తనిఖీ చేశారు. సదుపాయాలు, తరగతి గదులు, లైబ్రరీ పుస్తకాలు, ప్రయోగశాలలు, ప్రయోగ సామగ్రిని పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర హెర్బేరియం, జీవవైవిధ్య పరిశోధన, విద్యాకేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం బొటానికల్ గార్డెన్‌లో మొక్కలు నాటారు. వారి వెంట కళాశాల ప్రిన్సిపాల్ సుకన్య, అధ్యాపకురాలు లత, వలంటీర్లు ఉన్నారు.

దామరగిద్దలో సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ఆధ్వర్యంలో జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని తాసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.

డైట్‌లో ధ్రువపత్రాల పరిశీలన

PUBLIC NOTICE

This is to inform the general public that **V.Laxma Reddy** is the owners of Land admeasuring 17 Acres 37 guntas in Survey No. 266, situated at Jaklair Village, Makthal Mandal, Narayanpet District who acquired the same vide Registered Sale Deed No. 551/2021, Dated 30-03-2021. The Original Link Document Registered Sale Deed No. 3987/2019, Dated 06-09-2019 is lost.

Whosoever has found the above mentioned Original Document and whoever has got any claims or rights over the above mentioned property. Please Contact: J.Sivanesan, Advocate, Contact No. 9393099915 within 10 days from date of publication of this notice.

IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE AT NARAYANPET
O.S.No: 50 of 2024.

Between:
Savithramma & Others. ...Plaintiff.
And
To Whomsoever it may concern & Others.
...Defendants.

To,
Whomsoever it may concern (public at large)

WHEREAS plaintiff/s have instituted suit against you for declaration of death of late Bheemaiah Goud.

Hereby you are summoned to appear in this court in person or by pleader duly instructed and able to answer all material question relating to the suit or who shall accompanied by same person able to answer all such question on the 7th day of August 2024 at 10-30 clock in the noon to answer the claim and further you are hereby directed to file on that day a written statement of defense to produce on the said day all document in you possession power upon which your base your defense of claim for set off counter claim and where you rely on any the on document weather in you possession or power or not evidence in support of your defense claim for set of counter claim you shall enter such document in list to be annexed to the written to the statement.

TAKE Notice that in default of you appearance on day before mentioned the suit will be heard and determined in your absence.

By order
PRL JUNIOR CIVIL JUDGE COURT
NARAYANPET

Note:- You Should appear and file the written statement and documents within 30 days from the date of receipt of this summon in order to avoid passing the order if any against you in ex-parte.

THROUGH :
COUNSEL FOR PLAINTIFFS
SRI MALLIKARJUN, B.A.LL.B.,
SURENDRA CHARY .V., B.BALL.B.,
Advocates,
Satya Sal Colony, Narayanpet town & Dist. 509210.
Cell: 9440393742, 8977619064.

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఆగస్టు 2: డీఈఈ సెట్‌లో అర్హత సాధించిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా విద్యార్థులు 2024-26 విద్యా సంవత్సరంలో డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ, డిప్లొమా ఇన్ ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ కోర్సుల్లో చేరేందుకు ధ్రువపత్రాల పరిశీలన చేపట్టారు. శుక్రవారం మహబూబ్‌నగర్ పట్టణంలోని డైట్ కళాశాలలో కౌన్సెలింగ్ ప్రక్రియ ఏర్పాటు చేయగా కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ మ హ్మద్ మేరాజుల్లాఖాన్ ప్రారంభించారు. ర్యాంకుల ఆధారంగా పత్రాలను పరిశీలించి అభ్యర్థులకు సూచనలు చేశారు. శుక్రవారం 400మంది అభ్యర్థులకు గాను 237 హాజరయ్యారు. 163 మంది గైర్హాజరయ్యారు. ధ్రువపత్రాల పరిశీలనకు శుక్రవారం రాని వారు శనివారం హాజరుకావచ్చని తెలిపారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ నీతారామారావు, సిబ్బంది సాగర్, విశ్వనాథ్ ఇతరసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Karvena Village కి చెందిన Chikondra Raju S/o Ayalappa, age 23 years, Occ: Business, R/o H.No.5-48, Karvena Village, Bhoothpur Mandal, Mahabubnagar Dist., **Applicant / Borrower,** Smt. Potla Srisailu D/o Mallaiah, W/o Ayalappa, age 44 years, Occ: House wife, R/o H.No.5-48, Karvena Village, Bhoothpur Mandal, Mahabunagar Dist., **Co-Applicant / Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇల్లీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇల్లీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (7) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇల్లీ ఆస్తిపై ఎలాంటీ అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు మొర్ట్గ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:

All that the part and parcel of Open plot No.104 total extent 150 Sq.Yards, in Sy.No.465/A, 465/AA, 476/1, 476/1/B, 476, 468, 468/A, 469, 465/AA/A, 465/A, 468/B, 468/C, 469/B, 469/C, 467/AA & 339 situated within the limits of Amisthapur Village Bhoothpur Mandal, Mahabubnagar Dist. **Bounded by: East:** 30 ft. Road, **West:** Plot No.119, **North:** Plot No.103, **South:**30 ft. road

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

ప్రజాపాలనంటే అరెస్టులేనా?

- బీఆర్ఎస్ మాజీ సర్పంచులను నిర్బంధించిన పోలీసులు

మహబూబ్‌నగర్ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడ్

పాలమూరు, ఆగస్టు 2 : ప్రజాపాలన అంటే ముందస్తు అరెస్టులు చేయడమేనా అని సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. శుక్రవారం పెండింగ్ బిల్లుల మంజూరు కోసం అసెంబ్లీ వద్ద శాంతియుత నిరసన తెలిపేందుకు వెళ్తున్న సర్పంచులను పోలీసులు అడ్డుకొని ముందస్తు అరెస్ట్ చేశారని తెలిపారు. శుక్రవారం ముందస్తు అరెస్టుల సందర్భంగా రూరల్ పోలీస్ స్టేషన్‌కు మండల సర్పంచులను తరలించారు.

దేవరకద్ర మండలంలో..

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), ఆగస్ట్ 2 : సర్పంచులు గతంలో గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని నిరసన తెలిపారు. అందులో భాగంగా చిన్న చింతకుంట మండల బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచులు పెండింగ్ బిల్లులకోసం చేపట్టిన శాంతియుతంగా అసెంబ్లీ వద్ద నిరసన కార్యక్రమానికి వెళ్లకుండా శుక్రవారం తెల్లవారుజామున పోలీసులు వారిని ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు మోహన్‌గౌడ్, రఘువర్ధన్‌గౌడ్ పాల్గొన్నారు.

అడ్డాకుల మండలంలో..

మూసాపేట(అడ్డాకుల), ఆగస్ట్ 2 : అడ్డాకుల పోలీసులు శుక్రవారం తెల్లవారుజామున ముగ్గురు మాజీ సర్పంచులను ముందస్తు అరెస్ట్‌చేశారు. వారిలో అడ్డాకుల మాజీ సర్పంచ్ మంజులను, తిమ్మాయిపల్లి మాజీ సర్పంచ్ ఆంజనేయులును, బలీదుపల్లి మాజీసర్పంచ్ పద్మ, చిన్నమునగల్ చేడ్ మాజీసర్పంచ్ అనురాధలను పోలీసులు ముందస్తుగా అరెస్ట్‌చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం వారి సొంత పూచికత్తుతో విడుదల చేశారు.

మూసాపేట మండలంలో..

మూసాపేట, ఆగస్ట్ 2 : బీఆర్ఎస్ నాయకులను అక్రమ అరెస్ట్‌లు చేయడం సరికాదని బీఆర్ఎస్ పార్టీ యూత్ కమిటీ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ అన్నారు. అచ్చాయిపల్లి మాజీ సర్పంచ్ చంద్రశేఖర్‌తోపాటు, జానంపేట మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, చక్రాపూర్ బీఆర్ఎస్ నాయకుడు ప్రకాష్‌రెడ్డిలను పోలీసులు శుక్రవారం ఇండ్లవద్దకు వెళ్లి అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

జడ్చర్ల మండలంలో..

జడ్చర్ల, ఆగస్టు 2: మండలంలోని తాజా మాజీ సర్పంచులను జడ్చర్ల సీఐ ఆదిరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు శుక్రవారం తెల్లవారు జామున ఇండ్ల వద్ద అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దేవునిగుట్టతండా రాములునాయక్, మాచారం రవీందర్‌రెడ్డి, చర్లపల్లి శ్రీనివాస్‌యాదవ్, లక్ష్మణ్ నాయక్‌తండా మోహన్, ఉదండాపూర్ అశోక్‌గౌడ్, కుర్వ పల్లి శ్రీనివాస్ అరెస్టయిన వారిలో ఉన్నారు.

దామరగిద్దలో..

దామరగిద్ద, ఆగస్టు 2: మండలంలోని గడిమున్‌కన్‌పల్లి, ముస్తాపేట, సుద్దబండ తాండా మాజీ సర్పంచులను స్థానిక పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. సర్పంచులు లాలప్ప, దేవేందర్ అరెస్టు అయిన వారిలో ఉన్నారు.

మూసాపేట పోలీస్‌స్టేషన్‌లో..

అడ్డాకులలో అరెస్ట్ అయిన సర్పంచులు

నారాణపేటలో సర్పంచుల అక్రమ అరెస్టు దృశ్యం

దేవరకద్రలో ముందస్తుగా అరెస్టయిన బీఆర్ఎస్ మాజీ సర్పంచులు

జడ్చర్ల పోలీస్‌స్టేషన్ దగ్గన ఉన్న మాజీ సర్పంచులు

మహిళా సంఘాలను మెరుగు పరుస్తాం

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

కుట్టుశిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఆగస్టు 2: మహిళా సంఘాల జీవన పరిస్థితులను మెరుగు పరుస్తామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి మండల మహిళా సమాఖ్య భవనంలో నిర్వహిస్తున్న కుట్టు శిక్షణ కేంద్రాన్ని సందర్శించి ఏకరూప దుస్తులు కుట్టే కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ నర్సింహులు, ఎంపీడీవో కరుణశ్రీ, ఏపీవో మాధవి, టీపీసీసీ ప్రధానకార్యదర్శి వినోద్‌కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై రైతులకు అవగాహన

దామరగిద్ద, ఆగస్టు 2: సైబర్ నేరాలపై దామరగిద్ద పోలీసులు రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్సై అరుణ్‌కుమార్ మాట్లాడుతూ వాట్సప్‌కు సైబర్ నేరగాళ్లు లింకులు పంపించి మన అకౌంట్లలో ఉన్న డబ్బులు కాజేస్తారని అన్నారు. అందువల్ల అనవసరమైన లింకులను ఓపెన్ చేయవద్దని చెప్పారు. కార్యక్రమంలో పోలీసులు బుగ్గప్ప, మోనప్ప తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో మహాసంప్రోక్షణ

జడ్చర్ల, ఆగస్టు 2: మున్సిపాలిటీలోని పెద్దగుట్టపై వెలసిన రంగనాయకస్వామి ఆలయ ఆవరణలో శుక్రవారం ఆలయ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రాయశ్చిత మహా సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు రాంరెడ్డి ఉన్నారు.

ఇసుక టిప్పర్ పట్టివేత: కేసు నమోదు

నవాబ్‌పేట, ఆగస్టు 2: మండలంలోని కారుకొండ గేట్ వద్ద గురువారం అర్ధరాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్‌డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు. ఖానాపూర్ గ్రామానికి చెందిన కుర్వ రాజేందర్ ఉదండాపూర్ రిజర్వాయర్‌లో అక్రమంగా సొంత టిప్పర్‌లో ఇసుకను నింపుకొని జిల్లా కేంద్రానికి తరలిస్తుండగా పట్టుకున్నామని పోలీస్‌స్టేషన్‌కు తరలించామని ఎస్సై తెలిపారు.

అర్హులందరికీ రుణమాఫీ చేయాలి

నారాయణపేట, ఆగస్టు 2: అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని బీకేఎస్ జోనల్ కార్యదర్శి వెంకోబా డిమాండ్ చేశారు. శుక్రవారం బీకేఎస్ ఆధ్వర్యంలో డీఏవో జాన్‌సుధాకర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అనంతరెడ్డి, ప్రభుమిస్కిన్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నారాయణపేట టౌన్, ఆగస్టు 2: పట్టణంలో చిన్నపిల్లల ద వాఖాన ఫీడర్ మరమ్మతు పనుల కారణంగా శనివారం ఉదయం 9గంటల నుంచి 12గంటల వరకు సత్యనారాయణ కమాన్ ఏరియా, పాతబస్టాండ్, మనోహర్ టాకీస్, హజిఖాన్‌పేట్, ఆర్డీవో, ఎస్పీఆఫీస్, మ్యాదర్‌వాడీ, ప్రభుత్వ హాస్పిటల్, పళ్ల, మార్కెట్, మహంకాళి, ఓపెన్వెల్ ఏరియా, జంగిడిగడ్డ, శివాజీనగర్ ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ రఫీ శుక్రవారం ప్రకటనలో తెలిపారు.

మెరుగైన వైద్యం అందించాలి : డీఎంహెచ్‌వో

మక్తల్, ఆగస్టు 2: పీహెచ్‌సీలో సాధారణ ప్రసవాలను పెంచేందుకు వైద్యులు చర్యలు చేపట్టాలని డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మి చెప్పారు. శుక్రవారం కర్ని పీహెచ్‌సీని తనిఖీ చేశారు. గ్రామంలోని ట్రె ఏరియాను పరిశీలించారు.

ఢిల్లీలో డాక్టరేట్ అందుకున్న వెంకటేశ్వరమ్మ

మహబూబ్‌నగర్, ఆగస్టు 2: జిల్లా వాసి కె.వెంకటేశ్వరమ్మ ఆది సామాజికసేవా విభాగంలో గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. గురువారం ఢిల్లీలోని గ్లోబర్‌హ్యూమన్ పీస్ యూనివర్సిటీ 2024 స్నాతకోత్సవంలో సత్యసాయి ఆడిటోరియంలో డాక్టరేట్‌ల ప్రధానోత్సవం నిర్వహించారు. యూనివర్సిటీ చైర్మన్ మన్యూల్, వైస్‌చాన్స్‌లర్ వెంకటాచలం చేతులు మీదుగా డాక్టరేట్‌ను అందుకున్నారు. కార్యక్రమంలో ఐపీఎస్ అధికారి తంగరాజు పాల్గొన్నారు.

'గుట్ట'కాయస్వాహా!

- ట్రస్ట్‌పేరుతో మల్లన్నగుట్టపై మూడెకరాలు కబ్జా
- కలెక్టర్‌ను ఆశ్రయించిన మల్లన్నస్వామి అర్చకులు

పురాతన మల్లన్న గుట్ట

నవాబ్‌పేట, ఆగస్టు 2: మండలంలోని కొల్లూరు గ్రామ శివారులోని మల్లన్నగుట్టను అదే గ్రామానికి చెందిన ఓవ్యక్తి ట్రస్ట్ పేరుతో గుట్టుగా కబ్జాకు యత్నిస్తున్నాడని మల్లన్నస్వామి అనువంశిక అర్చకులు మహబూబ్‌నగర్ కలెక్టర్‌ను ఆశ్రయించారు. దీంతో విషయం వెలుగులోకి వచ్చింది. దశాబ్దాలుగా కొనసాగుతున్న అతి పురాతనమైన మల్లన్న దేవాలయ గుట్టను పరిరక్షించి, దేవాలయ పవిత్రతను కాపాడాలని వారు కలెక్టర్‌కు మొరపెట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాల్లోకి వెళ్తే.. కొల్లూరు శివారులోని మల్లన్న గుట్టపై గల శివాలయంలో 40ఏండ్ల నుంచి కొల్లూరు గ్రామానికి చెందిన చింతలపురి జంగం పంచాక్షరయ్య, అతడి కుమారులు పూజలు నిర్వహిస్తున్నారు. కొల్లూరు గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల తండాల ప్రజలు శివరాత్రి, ఇతర శుభ దినాల్లో అక్కడికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చె ల్లించుకుంటారు. పంచాక్షరయ్య అతడి కుమారులు అక్కడ పురోహితులుగా సేవలందిస్తున్నారు. కాగా ఇటీవల అదే గ్రామానికి చెందిన నందీశ్వర స్వామి అనే వ్యక్తి కొం తమంది సహకారంతో అక్కడ ఒక ట్రస్ట్ ఏర్పాటు చేసి.. భూమిని తన పేరున పట్టా చేయించుకునేందుకు పథకం వేశాడంటూ పంచాక్షరయ్యతో పాటు అతడి కుమారులు జంగం ప్రదీప్‌కుమార్ తదితరులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. నందీశ్వరస్వామి కొల్లూరు గ్రామానికి సం బంధం లేకుండా స్థానికేతరులతో ఒక ట్రస్ట్ ఏర్పాటు చేసి కబ్జాకు ప్రయత్నిస్తున్నట్లు వివరించారు. గ్రామ పంచాయతీ తీర్మానం లేకుండా, గ్రామస్తుల ప్రమేయం లేకుండానే లో లోపల తతంగం నడిపిస్తున్నారని వాపోయారు. ఇటీవలే మల్లన్న గుట్ట గైరాన్ భూమిలో సర్వే కూడా నిర్వహించారని తెలిపారు.

ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, సంబంధిత రెవె న్యూ ఉన్నతాధికారులు స్పందించి మల్లన్నగుట్ట స్థలాన్ని రక్షించి, పురాతన ఆలయ పవిత్రతను కాపాడాలని కోరుతున్నారు. ఈ విషయమై తాసిల్దార్ నాన్యనాయక్‌ను వివరణ కోరగా..ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ చేపడతామని పేర్కొన్నారు.

దవాఖానలో మందుల పరిశీలించి వాడుకోవాలి

- నారాయణపేట కలెక్టర్ సిక్తా పట్నాయక్

పేషెంట్లతో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

మాగనూరు, ఆగస్టు 2: ప్రభుత్వ దవాఖానలకు వచ్చే మందులను క్షుణ్ణంగా పరిశీలించి వాడుకోవాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. శుక్రవారం మాగనూరులోని ఆసుపత్రితోపాటు ఎంపీడీవో, ఎమ్మార్వో కార్యాలయాల్లో రికార్డులను పరిశీలించారు. కాన్పుల సంఖ్య పెంచాలని చెప్పారు. ఎమ్మార్వో కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయంలో ఏవో వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్‌తో రుణమాఫీ వివరాలు సేకరించారు. కార్యక్రమంలో తాసీల్దార్ సతీశ్‌కుమార్ ఆర్ఐ శ్రీశైలం, పాల్గొన్నారు.

సుధీర్ఘ పోరాట విజయం వర్గీకరణ

పాలమూరులో మందకృష్ణ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మాగనూరులో ఎమ్మార్పీఎస్ నాయకుల సంబరాలు

హన్వాడ, ఆగస్టు 2: సుదీర్ఘ పోరాటంతోనే వర్గీకరణపై తీర్పు వచ్చిందని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. శుక్రవారం ఇబ్రహీంబాద్‌లో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్ వసంత శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ అంజన్న, పాల్గొన్నారు.

అంబేద్కర్‌కు నివాళులు

మూసాపేట(అడ్డాకుల), ఆగస్టు 2 : మండలంలోని కందూరులో అంబేద్కర్ విగ్రహానికి దళితసంఘాల సభ్యులు నివాళులర్పించారు. దేశప్రధాని నరేంద్రమోదీకి, సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో దళిత మోర్చా జిల్లా కార్యదర్శి మాజీ ఉసర్పంచ్ శంకర్ పాల్గొన్నారు.

మాగనూరులో..

మాగనూరు, ఆగస్టు 2: మండల కేంద్రంలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బలి వెంకటేశ్ ఆధ్వర్యంలో పటాకులు కాల్చి, స్వీట్లు తినిపించుకున్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సూతరి కృష్ణ, మాగనూర్ మండల అధ్యక్షుడు కర్రెప్పా పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం

ధన్వాడ, ఆగస్టు 2: ఎస్సీ వర్గీకరణ బిల్లుకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో శుక్రవారం ధన్వాడలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాజు, ఉదయభాను, రాంచంద్రయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

'స్వచ్ఛదనం.. పచ్చదనం' విజయవంతం చేయాలి

కృష్ణ, ఆగస్టు 2: ఈనెల 5వ తేదీ నుంచి 9వరకు స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్‌అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం కృష్ణ మండలాన్ని ట్రైని కలెక్టర్ గరిమానరులతో తనిఖీ చేశారు. కా ర్యక్రమంలో ఎంపీడీవో జానయ్య. తాసీల్దార్ దయాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

చిత్తశుద్ధితో నిర్వహించాలి

బాలానగర్, ఆగస్టు 2: ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని గ్రామాల్లో చిత్తశుద్ధితో నిర్వహించాలని జిల్లా సివిల్ సప్లై అధికారి శ్రీనివాసరావు అన్నారు. పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

నవాబ్‌పేటలో

నవాబ్‌పేట, ఆగస్టు 2: స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని కలిసి కట్టుగా పని చేసి విజయవంతం చేయాలని జిల్లా సహకార అధికారి, మండల ప్రత్యేక అధికారి పద్మ చెప్పారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేకాధికారులు, వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశానికి ప్రత్యేకాధికారి హాజరై మాట్లాడారు.

ప్రణాళికతో ముందుకెళ్లాలి

- మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఆగస్టు 2 : స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని పండగ వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు ప్రణాళికతో ముందుకు సాగాలని కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, మండల ప్రత్యేకాధికారులతో సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి

- నారాయణపేట ఎస్పీ యోగేశ్ గౌతమ్

నారాయణపేట, ఆగస్టు 2: జిల్లాలో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎస్పీ యోగేశ్ గౌతమ్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. జూలై 1 నుంచి 31వరకు ఆపరేషన్ ముస్కాన్-10 కార్యక్రమం నిర్వహించామని, వివిధ శాఖలతో కలిసి పలు ప్రాంతాల్లో బాలకార్మికు 38మందిని గుర్తించి, పట్టుకున్నామని తెలిపారు. వారిలో ఐదుగురు బాలురు ఉన్నారని, అందరినీ సంబంధిత అధికారుల ద్వారా వారి తల్లిదండ్రులకు అప్పగించామని పేర్కొన్నారు.

కార్ల అద్దాలకు బ్లాక్ ఫిలిం వద్దు

నారాయణపేట, ఆగస్టు 2: కార్ల అద్దాలకు బ్లాక్ ఫిలింలు ఉపయోగించరాదని సీఐ శివశంకర్ అన్నారు. శుక్రవారం ఎస్సై వెంకటేశ్వర్లుతో కలిసి పట్టణంలో వాహనాల తనిఖీ చేపట్టారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు.

వాహనాలకు నెంబర్ ప్లేట్ తప్పనిసరి

మక్తల్, ఆగస్టు 2: వాహనాలకు నెంబర్ ప్ల